
# అపూర్వ

**కోరం రాజబాబు**



ప్రతిసారీ నేను ఓడిపోతున్నాను. ఈ ఒక్క సారీ అలా కాకూడదు. ఒకవేళ ఓడిపోతే... నాకు జీవితం ఉండదు. అనుకుంటూనే ఓ నిర్ణయానికొచ్చింది అపూర్వ.

దగ్గరివాళ్ళు... పరిచయస్తులు అంతా ఒకేలా మాట్లాడుతున్నారు. ఎదురు తిరగమన్నారు, వదిలేయమన్నారు. ఒంటరిగానైనా సరే ధైర్యంగా బతకాలన్నారు. ఎవరికి తోచిన సలహా వారిచ్చేశారు. ఓ జీవితం చెదిరిపోతుంటే కొంత మందికి వెటకారం.. వేళాకోళం. మరికొంతమందికి సానుభూతి... ఇంకా ముందుకెళితే అదో సరదా! ఇది తోటి స్త్రీల మనస్తత్వం.

మరి మగాళ్లకు... ఓ ఆట! వెకిలి చూపులు... వెర్రి చూపులు, భరించటం కష్టం – ఒంటరిగా వీళ్ళ మధ్య ఉండటమూ కష్టమే. పైగా ఈ జీవితానికి తోడుగా పాప. ఏం చేయాలి?

ఆలోచిస్తూ... నెమ్మదిగా రెప్పలు మూసింది అపూర్వ. నిద్రరాదని తెలుసు. అయినా కళ్లు మూసుకుని చీకటికి అలవాటు పడాలనుకుంటోందామె. పాప నిద్రపోయేదాగా కళ్లు మూసుకుని ఉన్న అపూర్వ నెమ్మదిగా లాన్‌లోకి వచ్చింది. రాత్రి పదకొండయ్యింది. అతను రాలేదు. బహుశా ఈ రోజు రాడేమో! ఆ ఆలోచన ఇప్పటికే పాతబడిపోయింది. అతనికేం తక్కువయ్యింది? నాలో ఏం తక్కువుంది? అనుకోటానికి బాగున్నా... వాస్తవానికి ఆ తర్కం అపూర్వకు అందటం లేదు.

ఎంత ఆలోచించినా తిరిగి అదే ప్రశ్న? ఏంటిదంతా? మనసు వెనక్కు లాగుతుంటే గతం కళ్లలో మెదులుతుంటే... కాస్త మనశ్శాంతి కోసం జ్ఞాపకాల్లోకి జారిపోయింది అపూర్వ.

***

సరిగ్గా మూడేళ్ల క్రితం డాక్టర్ జయచంద్ర పరిచయమయ్యాడు అపూర్వకు. అతనో పెద్ద న్యూరో సర్జన్, సొంతంగా హాస్పిటల్ ఉంది. అపూర్వ కూడా డాక్టరే. జూనియర్ కన్సల్‌టెంట్‌గా అక్కడికొచ్చింది. వృత్తిలో అదో చిన్న అడుగు. కొద్ది రోజుల్లోనే జయచంద్రకు అర్థమయ్యింది...! అపూర్వ చాలా ఎఫీషియంట్ డాక్టరని. న్యూరో ఫిజీషియన్‌గా ఆమె అవసరం రోజు రోజుకీ పెరగటంతో వారి మధ్య వ్యక్తిగతమైన బంధం కూడా పెరుగుతూ వచ్చింది. అవసరం పరిచయాన్ని పెంచింది. అది నెమ్మదిగా గట్టి పడింది. స్నేహం... ఆకర్షణ! వీటితోపాటు వృత్తిపరమైన అవసరం వాళ్లను దగ్గర చేశాయి.

నిజానికి పెళ్ళి గురించి వాళ్ళు ఆలోచించలేదు. ఓరోజు... జయచంద్ర పెళ్ళి చేసుకుందామా! అన్నాడు. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్న స్టేజ్ దాటిపోయింది కాబట్టి వాళ్ల పెళ్లి జరిగిపోయింది. రోజూ దగ్గరగా ఉండటం... ఒకరి అవసరం ఒకరికి ఉండటం... ఒకరి గురించి ఒకరికి పూర్తిగా అర్థం కావటం పెళ్లికి దారితీశాయి అనుకోవాలి. ఆ విషయం ఇద్దరికీ తెలుసు.

హాస్పిటల్ పికప్ అయ్యింది. సొంతం అనుకున్న తర్వాత కష్టపడటం సహజమే. అందుకే వాళ్లిద్దరూ పోటీగా కష్టపడ్డారు. డబ్బు... కీర్తి... పేరుప్రతిష్టలు వచ్చి పడ్డాయి. అయితే గట్టిపడాల్సిన అనుబంధం మాత్రం "అవసరం" అన్న బంధంలో ఇరుక్కుపోయింది. చిన్న చిన్న ఘర్షణలు పెద్దవయ్యాయి. చిలిపి తగాదాలు అగాథాన్ని సృష్టించాయి. చివరకు సర్దిచెప్పుకునే విషయాలు కూడా విషవలయాన్ని సృష్టించాయి.

నెమ్మదిగా దారులు వేరయ్యాయి. అభిప్రాయాల మధ్య అగాథం పెరిగింది. చివరకు మాటామాటా పెంచుకున్నారు. ఏ అవసరం కోసం అపూర్వను తన జీవితంలోకి ఆహ్వానించాడో అదే అవసరం వాళ్లను మానసికంగా దగ్గర చేయలేక పోవటం విచిత్రమే. వృత్తిపరమైన అవసరం ఎస్టాబ్లిష్ అయ్యాక సుపీరియారిటీ ఫీలింగ్స్ వాళ్లను మానసికంగా దగ్గరగా ఉంచలేక పోయారు. నువ్వా... నేను అన్న భావాలే వాళ్లను డామినేట్ చేశాయి. నెమ్మదిగా మనస్పర్థలు తీవ్రమయ్యాయి. అపూర్వ హాస్పిటల్‌కు వెళ్లటం దాదాపు మానేసింది. జయచంద్ర మరో కన్సల్‌టెంట్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. డబ్బు సంపాదన జయచంద్రకు మరింత స్వేచ్ఛను తెచ్చిపెట్టింది. అతను కోరుకున్న ఇల్లీగల్ రిలేషన్స్ బాగా ఎలివేట్ అయ్యాయి. అపూర్వ మాత్రం తన వృత్తికి న్యాయం చేయలేక, అతనికి దగ్గరకాలేక ఒంటరిగా మిగిలిపోయింది.

జయచంద్రలో చాలా మార్పు వచ్చింది. హాస్పిటల్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నాడు. కొన్నిసార్లు రాత్రులు అక్కడే ఉండటానికి అలవాటుపడ్డాడు. అది నచ్చలేదు అపూర్వకు. గట్టిగా తేల్చుకోవాలనుకుంది.

ఓ రోజు... హాస్పిటల్‌లో...

"మీరెందుకు ఇక్కడే ఎక్కువగా ఉండాలనుకుంటున్నారో నాకు తెలుసు" అంటూ మండిపడింది.

"అది నీకనవసరం" అన్నాడతను.

"ఆమెలో ఆగని ఉక్రోషం... మిమ్మల్ని పది



మందీ గమనిస్తున్నారు. మీరో పెద్ద డాక్టర్, ఇలా.. ఓ నర్స్‌తో...! మీ రిలేషన్ షిప్... ఛ! ఛ!'' బాధను... ఉద్వేగాన్ని ఆపుకోలేక పోతోందామె. అతను నిర్ల క్ష్యంగా, తీక్షణంగా ఆమె వైపు చూశాడు. నేను ఎలా ఉండాలో నువ్వు చెప్పొద్దు. నాకు ఇల్లు కన్నా హాస్పిటల్ బాగుంది అన్నాడు కోపంగా.

ఆ తర్వాత జయచంద్రలో మార్పులేదు. అపూర్వ అతన్ని మార్చాలని చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. దాదాపు ఓడిపోయిందామె.

***

లాన్‌లో తిరుగుతున్న అపూర్వ రివ్వున దూసు కొచ్చిన చలిగాలికి తన ఆలోచనలను టక్కున ఆపేసింది. మనసంతా బరువెక్కిన ఫీలింగ్. అంత చలిలో కూడా ఒళ్లంతా చిరు చెమటలు పట్టేశాయి. ఎంతకాలం ఇలా? బాధలో అలా అనుకుందేమో గాని ఏం చేయాలో ఆమెకు తెలిస్తే కదా! ఒక్కటి మాత్రం గట్టిగా అనుకుంది. ఎన్ని సమస్యలొ చ్చినా ఇల్లు వదిలివెళ్లకూడదని. రోజులు గడుస్తు న్నాయి. జయచంద్ర రెండు మూడు రోజులకోసారి ఇంటికొస్తున్నాడు. అదీ... ఏ అర్ధరాత్రి దాటాకో! దానికీ అలవాటు పడింది అపూర్వ. ఏడాది పాప... అదే లోకం ఆమెకు. రోజంతా ఇల్లే జీవితం. చాలా మంది చాలా సలహాలిచ్చారు.

డాక్టర్‌వి కదా! ప్రాక్టీస్ చేసుకుని బతకొచ్చని చెప్పారు. అతనితో ఉండొద్దన్నారు. అలా కాదను కుంటే... అతనితోనే ఉంటూ మరో హాస్పిటల్‌లో కన్సల్‌టెంట్‌గా జాయిన్ కావచ్చు కదా! అన్నారు.

మరో హాస్పిటల్‌లో జాయిన్ అయితే... తనెంత లోకువ అయిపోతుందో అపూర్వకు తెలుసు. మేల్ డాక్టర్స్ కళ్లలో కనబడే ఆకాంక్ష గురించి కూడా ఆమెకు తెలుసు. అందరికళ్లూ తన మీదే ఉంటాయి. అందరి నోళ్లలో తనే నానుతుంది. అందుకే ఆ వైపు తను ఆలోచించలేదు. పాపతో అనుభవాలు చాలు ఆనందంగా గడపటానికి అను కుంది. వాటిని మిస్ చేసుకోవటం ఇష్టంలేక ఇంటికే పరిమితం అయ్యింది. పాప అంటే జయచంద్రకు కూడా ఇష్టమే. అయితే... అపూర్వ మీద ఉన్న వ్యతి రేకత పాప మీద పడటం అపూర్వకు తెలుస్తోంది. అయినా ఏమీ చేయలేని నిస్సహాయత. అధైర్యపడ లేదామె. ఏదో ఒక రోజు నాది కావచ్చు అను కుంటూనే రోజులు గడిపేస్తోంది.

***

జయచంద్ర తన రూంలో అసహనంగా కూర్చున్నాడు. కొన్ని రోజులుగా అతని ఆలోచ నలు అతన్ని ఇబ్బంది పెడుతున్నాయి. జరుగు తున్న దాంట్లో ఏదో అస్పష్టత. ఎక్కడో ఏదో లోపం. ఆమెకు సరెండర్ అయిన రోజుల్లో ఏదో తెలియని ఉత్సాహం... ఉద్రేకం. ఆమె గురించి అప్పుడతను ఆలోచించలేదు. ఆమె చూపుల్లో చూపు కలపటానికే ఇష్టపడేవాడు. ఎప్పుడూ వెంటాడే ఆ చూపుల్లో చిక్కుకున్నప్పుడు ప్రతి క్షణం అందంగా.. ఆనందంగా గడిచేది. పగలు రాత్రి అన్న తేడా లేకుండా ఆలోచనలు ఆమె వైపు సాగేవి. అంతా ఆమె ఇష్ట ప్రకారమే నడిచేవాడు. ఆ హాస్పిటల్‌లో ఆమె చెప్పిందే వేదం. జయచంద్ర సంపాదించే డబ్బంతా ఆమె లెక్కలు వేసేది. అందర్నీ శాసించేది. అంది వచ్చిన అవకాశాలన్నీ ఉపయోగించుకొనేది.

చాలా రోజులు తర్వాత జయచంద్రకు ఆమె మీద అనుమానం వచ్చింది. ఆ తర్వాత... భయ మేసింది. ఆమె చూపంటే భయమేసింది. మాటంటే భయమేసింది. ఆ మాటల్లో కనిపించే బ్లాక్‌మెయిలింగ్ అంటే భయమేసింది.

ఓ రోజు... మనసు విప్పిందామె. విన్నాక ఇంకా భయమేసిందతనికి. బతిమాలాడు. అడిగి నంత డబ్బు ఇస్తానన్నాడు. హాస్పిటల్ ఛాయలకు రావద్దన్నాడు. ఆమె వెకిలిగా నవ్వింది. ఒకప్పుడు ఆ నవ్వంటే పడి చచ్చేవాడతను. ఆమె మాట మార్చింది. నవ్వు మార్చింది. నడక మార్చింది. జయచంద్రకు వెన్నులో చలిపుట్టేలా చేసింది.

చివరకు... ఆమె ఏం కోరుకుందో జయ చంద్రకు అర్థమయ్యింది. ఈ రిలేషన్స్ అన్నీ ఇలాగే ఉంటాయా! అన్న ఆందోళన నుండి బయటపడి... ఆమె అడిగిన డబ్బు ఇచ్చేశాడు. ఆ జీవితాన్ని అక్కడితో వదిలేశాడు.

***

ఆ తర్వాత రోజూ ఇంటికొస్తున్నాడు జయ చంద్ర. అది వూహించిందే కాని... ఇంత త్వరగానా అనుకుంది అపూర్వ మనసులో.

ఓ రోజు వస్తూనే కూలబడ్డాడు జయచంద్ర. 'నువ్వు లేకుండా హాస్పిటల్ నడపటం నా వల్ల కావటం లేదు. రేపట్నుంచి నువ్వు నాతో వచ్చే య్'' అన్నాడు నెమ్మదిగా!

కళ్లతోనే ప్రశ్నించినట్లు చూసింది అపూర్వ.

అతను రెప్పల్ని కిందకు వాల్చేశాడు.

ఆ సంకేతం ఏంటో సూటిగా అపూర్వ గుండెల్ని తాకింది. ఎన్నాళ్లకు అనుకుంది మనసు లో...!

జయచంద్రలో పశ్చాత్తాపం. తప్పు చేశానన్న ఫీలింగ్. ఒప్పుకోటానికి కూడా సిద్ధంగా ఉన్న అతని మూమెంట్స్. అపూర్వకు అవన్నీ తెలుస్తు న్నాయి.

ఓ రెండు రోజులు ఇంట్లో అదే పరిస్థితి. జయ చంద్ర ఎక్కువ మాట్లాడాలని చూస్తున్నాడు. అపూర్వ దగ్గరగా ఉంటూనే బెట్టు చేస్తోంది. ఆమె మనసు మాత్రం హాయిగా నవ్వుతోంది. అపూర్వ అలా నవ్వటానికి కారణం?

***


ఒకే ఒక్క వ్యక్తి. ఆమె పేరు గిరిజ. ఢిల్లీలో డాక్టర్. గిరిజ అలా చెప్పి ఉండకపోతే! జరిగే నష్టాన్ని వూహించటానికి కూడా భయమేసింది అపూర్వకు! ఎంత మంచి సలహా!

అపూర్వ బాగా అప్‌సెట్ అయిన రోజది! ఏ నిర్ణయం తీసుకోవాలో... సమస్య పట్ల ఎలా రియాక్ట్ కావాలో అర్థం కాని పరిస్థితుల్లో...? ఓ చిన్న ప్రయత్నం...!

గిరిజ చెప్పింది విన్న తర్వాత... అది సాధ్యమా అనుకుంది అపూర్వ. ప్రయత్నిస్తే నష్ట పోయేదేముంది? ఓ చిన్న ప్రశ్న...!

ఆ తర్వాత... ఎంత మంది ఎన్ని చెప్పినా, ఎన్నిసార్లు మనసు బాధపడినా, ఒంటరితనం ఎంత క్షోభపెట్టినా... ఇల్లు వదలకూడదనుకుంది. ఇన్ని సంవత్సరాలు కలిసి పంచుకున్న జీవితం ఒకరి ప్రవర్తన వల్ల కూలిపోతే నష్టం తాత్కాలి కంగా ఒక్కరికే ఉన్నా ఆ తర్వాత ఇద్దరికీ ఉంటుంది.

అందుకే... సమస్యను జయచంద్ర నుండి



చూడకుండా అతని బలహీనత నుండి చూడటం ప్రారంభించింది అపూర్వ. జయచంద్ర బలహీన తల్ని నర్స్ ఎలా క్యాష్ చేసుకుందో గమనించింది. అతన్ని ఎలా వాడుకుందో పసిగట్టింది. అతను సంపాదించిన డబ్బుతో బయట ప్రపంచంలో ఆమె ఎలాంటి జీవితం అనుభవిస్తోంది తెలుసుకుంది. జయచంద్ర పట్ల ఆమెకున్న వ్యామోహం వట్టి నటన అని అతనికి అర్థమయ్యేలా చేసింది.

ఒక రిలేషన్ ఎస్టాబ్లిష్ కావటం వెనుక బలమైన ప్రేమ ఉండాలని లేదు. అదుపు లేని వ్యామోహం ఉన్నా చాలు. జయచంద్ర అక్కడే లొంగిపోయారు. వ్యామోహం కరిగిపోయే వరకూ అతను అందులోనే ఉండిపోయాడు.

అపూర్వ అతన్ని గెలిచింది. కాదు కాదు... జీవితాన్ని గెలిచింది. జారిపోతున్న జీవితాన్ని ఒడిసిపట్టుకుంది. అందుకామెకు గర్వంగా లేదు. రిలీఫ్‌గా ఉంది. ఆవేశంగా నిర్ణయం తీసుకోకుండా ఓ మంచి సలహా ఇచ్చిన స్నేహితురాలు గిరిజకు మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకుంది.

***

జయచంద్రకు కూడా జీవితంలో ఓడిపోయినందుకు బాధగా లేదు. ఓ కొత్త జీవితం ఎదురుగా ఉన్నందుకు, 'అపూర్వ'మైన జీవితం చేజారనందుకు సంతోషంగా ఉంది.

★



## మధురహాసిని మంజుల మొదటి చిత్రం

గ్లామర్ తార మంజుల మొదటగా కెమెరా ముందు నుంచున్న చిత్రం కన్నడంలో వచ్చిన మధువెమాడి నోడు. తెలుగులో వచ్చిన పెళ్లిచేసి చూడు దీనికి ఆధారం. తెలుగులో బేబీ గిరిజ వేసిన చిచ్చుబుడ్డి వేషం కన్నడంలో మంజుల చేసింది. పెద్దయ్యాక తను నటించిన మొదటి చిత్రం మనుషులు మారాలి. అందులో నాగభూషణం కూతురిగా చేసింది. ఆ తరువాత ధర్మపత్నిలో చేసింది. దరిమిలా జైజవాన్ చిత్రంలో అవకాశం వచ్చింది. నలుగురికీ తెలిసింది. అటు తమిళంలో ఎం.జి.రామచంద్రన్‌తో ఏకంగా ఐదు సినిమాల్లో బుక్ అయ్యింది.





HIV/AIDS కు మందు ఉందా? ఉంది..

మీరు గాని, మీ డాక్టరుతోగాని వచ్చి నిజ నిర్ధారణ చేసుకుని 15 రోజులలోనే 25% (4వ వంతు) ఖచ్చితంగా లక్షణములను తగ్గించుకుని మంచి ఆకలిని, నిద్రను పొంది, భయము, ఆందోళన మరియు ఆవేదన తగ్గించుకుని క్రమేణా కంట్రోల్ నార్మల్ నెగిటివ్ ఏదికావాలో మీరే పొందండి



ఉచిత కౌన్సిలింగ్ | డాక్టరు పి.ఎస్.వి. సత్యనారాయణ, హెచ్ఐవి/ ఎయిడ్స్ వైద్యం గురించి వైద్య, ఆరోగ్యశాఖ, న్యూఢిల్లీ వారి ప్రశంసలు

1) నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (NACO) తేది: 13/11/00 మీరు ఆరుగురు ఎయిడ్స్ పేషెంట్లకు వైద్యంచేసి (CURE) చేసినందులకు మిమ్ములను అభినందిస్తున్నాము. మా సంస్థ మిమ్ములను ప్రోత్సహిస్తోంది. ఈ శహస్రాబ్దిలో ఎయిడ్స్ రోగుల (400 మంది) కోసం సలిపిన కృషి ఎంతో ప్రోత్సాహకరంగావుంది. ఆ నెగిటివ్ పేషెంట్ల వివరాలు. (1) కుమార్ 21 సం॥, (2) కీరవాణి 1 1/2 సం॥, 3) శైలజ 20 సం॥, (4) రమణ 40 సం॥, (5) రవళి 18 సం॥, (6) వెంకట్ 21 సం॥ పైన తెలిపిన వివరములతోపాటు 1275 మంది చికిత్స పొందిన వారి వివరములుకూడా తెలుసుకొనవచ్చును.
2) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ICMR) తేది: 28-2-97 నిపుణుల కమిటీచే మీరు పంపిన ఫలితములు ఆమోదించబడి నిజ నిర్ధారణ కొరకు నేషనల్ ఎయిడ్స్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్, పూణెకు పంపడమైనది.
3) నేషనల్ ఎయిడ్స్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ (NARI) తేది: 28-9-01 మీరు ఇచ్చుచున్న 4 రకముల మందులు ఎక్కువ మోతాదులో కూడా ఏవిధమైన దుష్ప్రభావంలేవు మరియు రక్తములో ఉన్న హెచ్ఐవి వైరస్‌కు క్షీణింపచేయుచు ఇమ్యూనిటీని పెంపొందించు శక్తికలిగి వున్నది.
4) సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ ఆయుర్వేద అండ్ సిద్ధ (CCRAS) తేదీ 29-5-02 ఇప్పటి వరకు దాదాపు 400 మంది HIV/AIDS చికిత్స రికార్డులు, రుజువులు, నివేదికలు తెలుపుతున్నాయి. ప్రస్తుత కాలంలో పట్టిపీడిస్తున్న హెచ్ఐవి/ఎయిడ్స్ అనే జటిల సమస్యను పరిష్కరించేందుకు శాస్త్రీయ పద్ధతిలో మీరు గణనీయమైన కృషిచేసారని కౌన్సిల్ అభిప్రాయపడింది మరియు (TOXICITY & STANDARISATION) టెస్టులు చేయుంచుకుని గుడ్ మెడికల్ ప్రాక్టిషనర్ అనిపించుకోండి అని ప్రశంసించినారు. పై టెస్టులో (IICT) వారిచే చేయించబడిన వివరములు.
5) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (IICT) తేది: 11-7-05 1కేజి బరువుగల వ్యక్తికి 2000 మి.గ్రా. (2 గ్రాములు) ఒకరోజు ఇచ్చినను ఏవిధమైన దుష్ఫలితములు లేవు అంటే 60 కేజీల బరువుగల మనిషికి 2x60 =120 గ్రాములు ఒక్కరోజు మోతాదులో ఇచ్చినను ఏవిధమైన సైడ్ ఎఫెక్ట్ దుష్ఫలితములు లేవని నిర్ధారించబడినది. మేము 4 నెలలు (120 రోజులు) ఇచ్చు పూర్తి మందులకు సమానం.
6) డబ్ల్యువిపి నం. 23194 ఆఫ్ 2000 ఈయన ఆయుర్వేద హోమియోపతిలలో మెడికల్ ప్రాక్టిషనర్‌గా సెర్టిఫికెట్ కలిగివున్నారు. అవాల్మిక్-1, అవాల్మిక్-2, కఫయోగ్, మేదామృత్ అను మందును ఎయిడ్స్ కొరకు ఉపయోగిస్తున్నారు. అథరైజ్డ్ రిసెర్చ్ లేబరేటరీస్ ద్వారా ఇతనుయొక్క క్లయిమ్స్ (ట్రీట్‌మెంట్) ఇన్మునని సొసైటీకి రుజువుచేసుకోవాలి. (NARI) పూణె, IICT తార్నాక, హైదరాబాద్ మరియు ఇతర రిప్యూటెడ్ లేబరేటరీస్ ద్వారా రుజువుచేసుకోవడం అయినది.
7) తేది 26-4-05 సిసి నం. 934 ఆఫ్ 2002 డా. పి.ఎస్.వి. సత్యనారాయణ, క్వాలిఫైడ్ ఆయుర్వేదిక్ డాక్టర్. మందులు తయారుచేసుకొనుటకు లైసెన్స్ ఉండుటవలన అమ్ముకోవచ్చు పేషెంట్స్‌కూడా ఇవ్వవచ్చునని కోర్టు నిర్ధారించింది.

జి.పి. ఇన్‌స్టిట్యూట్ (హాస్పిటల్) ఆఫ్ ఆల్టర్‌నేటివ్ థెరపీస్ అండ్ రిసెర్చ్ సెంటర్

ఇంటి నం. 1-8-499/6, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడివీధి, చిక్కడపల్లి, హైదరాబాద్-20.
ఫోన్: 66615411, 27646916, 9849007228 www.gpinstitute.com